మూసీకి పోటెత్తిన వరద

జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

పరీవాహక ప్రాంత ప్రజలను అలర్ట్ చేసిన అధికారులు

సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): మూసీకి వరద పోటెత్తింది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి జంట జలాశయాలకు వరద ఉధృతి పెరుగుతోంది. అధికారులు జలాశయాల గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ రెండు జలాశయాల్లోకి 1750 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. మూసీ పరీవాహక ప్రాంతాల్లో అధికారులు అలర్ట్ ప్రకటించారు. మంగళవారం జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ 6 గేట్లను ఎత్తివేశారు. హిమాయత్‌సాగర్ ఒక గేటును ఎత్తారు. ఉస్మాన్‌సాగర్ ఇన్‌ఫ్లో 1400 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 1428 క్యూసెక్కులుగా ఉంది. దీంతో అధికారులు ఉస్మాన్‌సాగర్ 6 గేట్లను రెండు ఫీట్ల మేర ఎత్తారు. హిమాయత్‌సాగర్ ఒక గేటును ఒక అడుగుమేర ఎత్తి 348 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో జంట జలాశయాల నుంచి 1776 క్యూసెక్కుల వరదనీటిని మూసీనదిలోకి విడుదల చేస్తున్నారు. గేట్ల ఎత్తివేత నేపథ్యంలో మూసీనది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

3 నుంచి చికెన్‌గున్యా నివారణకు స్పెషల్ డ్రైవ్

కమిషనర్ ఆమ్రపాలి కాట

సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): చికెన్‌గున్యా కేసుల నివారణకు ఈ నెల 3వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టి, యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాలను నిర్వహించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులను ఆదేశించారు. చికెన్‌గున్యా కేసు నమోదైన ఇంటి చుట్టు పక్కల 50 నుంచి 100 ఇండ్ల వరకు సర్వేచేసి, దోమల ఉత్పత్తి జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీరు నిల్వ ఉన్నట్లయితే యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ చేయాలని సూచించారు. తాళం వేసిన ఇల్లు, భవన నిర్మాణ స్థలాలు, ఫంక్షన్ హాల్స్, ఓపెన్ ప్లాట్స్ సందర్శించి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో చికెన్‌గున్యా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. నీటి నిల్వ ఉన్న తొట్లు, డ్రమ్ములు, కూలర్లలో నీటిని తొలగించి శుభ్రం చేయాలని, టైర్లు, ఖాళీ కొబ్బరి బోండాలను తొలగించాలని, చిన్న చిన్న నీటి గుంతలను పూడ్చాలని, మురుగునీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, ఫ్రెష్ వాటర్‌లో గంబూషియా చేపలు వదలాలని కమిషనర్ సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్స్, జీహెచ్‌ఎంసీ అధికారులు సమన్వయం చేసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో నమోదైన చికెన్‌గున్యా కేసులకు టెస్టులు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్ నుంచి వచ్చే రోజువారీ కేసుల వివరాలు చీఫ్ ఎంటమాలజిస్ట్ ఆఫీస్‌కు పంపితే వెంటనే యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్, స్ప్రేలు చేసి చికెన్‌గున్యా కేసులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్‌మెంట్స్, సెల్లార్లలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికెన్‌గున్యాకు సంబంధించిన రోగి వివరాలు, అడ్రస్‌తో సహా విధిగా నమోదు చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో చికెన్‌గున్యాను నియంత్రించేలా ఎంటమాలజీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి నగరంలో చికెన్‌గున్యా నివారణకు బాధ్యతగా పనిచేయాలని కమిషనర్ ఆమ్రపాలి సూచించారు.

ట్రాఫిక్ లైటులో గుండె చప్పుడు!

సైబరాబాద్ అంతటా రెడ్ హార్ట్ ట్రాఫిక్ లైట్స్

వంద ట్రాఫిక్‌లైట్స్ ఏర్పాటుచేసిన స్టార్ హాస్పిటల్

గుండె ఆరోగ్యంపై వాహనదారులకు అవగాహన

సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): 'గుండెను పదిలంగా కాపాడుకోవాలి' అని గుర్తుచేసేలా సైబరాబాద్ అంతటా రెడ్ హార్ట్ ట్రాఫిక్ లైట్లు వెలిశాయి. మరణాల్లో గుండెకు సంబంధించినవే అత్యధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ గుండెను కాపాడుకునేందుకు సమయం కేటాయించుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతూ.. ఈ వినూత్న కార్యక్రమానికి స్టార్ హాస్పిటల్ శ్రీకారం చుట్టింది. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో సైబరాబాద్‌లోని వంద ట్రాఫిక్ సిగ్నల్స్‌ల్లో రెడ్ లైట్లకు హార్ట్ ఆకారాన్ని జోడించారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఒక్క ట్రాఫిక్ సిగ్నల్ వద్ద మాత్రమే వాహనదారులు అర నిమిషం ఆగుతారు. ఈ కాస్త సమయంలో మన ఆరోగ్యం ఎలా ఉన్నది? మన ప్రాణాలు నిలిపే మన గుండె ఎలా పనిచేస్తుంది? అన్నది ఆలోచించుకునేలా ఈ రెడ్ హార్ట్‌ను అమర్చారు.

ఎందుకు ఈ రెడ్ హార్ట్?

శరీరంలోని అన్ని భాగాలు రోజూ ఏదో ఒక సమయంలో విశ్రాంతి తీసుకుంటాయి. ఒక్క గుండె తప్ప. అమ్మ కడుపులో నాలుగు వారాలకు కొట్టుకోవడం మొదలై.. నిర్విరామంగా పని చేస్తూనే ఉంటుంది. అది ఒక్క క్షణం లయ తప్పితే జీవితం తలకిందులైపోతుంది. అలాంటి గుండెను ఎంత పదిలంగా చూసుకోవాలి! ఇటీవల వయసుతో సంబంధం లేకుండా సంభవిస్తున్న మరణాలకు గుండెపోటే ప్రధాన కారణం కావడం ఆందోళన కలిగిస్తున్నది. అందుకే మన గుండె ఆరోగ్యాన్ని గుర్తుచేసేలా స్టార్ హాస్పిటల్ వైద్యులు రెడ్ హార్ట్ ట్రాఫిక్ లైట్‌తో అవగాహన కల్పిస్తున్నారు. ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వీటిని ఏర్పాటు చేశారు.

బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద పేటా ఇండియా నిర్వహించిన ప్రదర్శన

మీరు శాకాహారులా 200 జంతువులను బతికించినట్టే..

పేటా ఇండియా ఆధ్వర్యంలో వినూత్న ప్రదర్శన

ఖైరతాబాద్, అక్టోబర్ 1: ఒక మనిషి శాకాహారుడిగా మారితే.. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏడాదికి 200 జంతువులను బతికించినట్లవుతుందంటూ పేటా ఇండియా పిలుపునిచ్చింది. ప్రపంచ శాకాహార దినోత్సవం సందర్భంగా మంగళవారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద పేటా ఇండియా ప్రతినిధులు రక్తం అద్దిన పెద్ద ట్రేలలో ప్యాకింగ్ చేసి ఉన్న మాంసం ముద్దలా వేషధారణతో వినూత్న ప్రదర్శన నిర్వహించారు. మానవులతో పాటు అన్ని జంతువులు రక్త మాంసాలతోనే తయారయ్యాయని, మనుషుల మాదిరిగానే జంతువులకు నొప్పి, బాధ ఉంటాయని పేటా ప్రతినిధులు పేర్కొన్నారు. ఒక మనిషి కోడి, మేక, ఇతర జంతువుల మాంసాన్ని తింటే.. అది శవాన్ని తిన్నట్టే అవుతుందన్నారు. కబేళాల్లో జంతువులను అతి క్రూరంగా కోసి చంపుతారని, అది జీవ హింసే అవుతుందన్నారు. జంతువులను చంపడం వల్ల పర్యావరణ సమతుల్యత, జీవవైవిధ్యం దెబ్బతింటుందని, ప్రపంచం శాకాహారం వైపు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని ఐక్యరాజ్యసమితి నివేదిక స్పష్టం చేసిందన్నారు.

దసరా బొనాంజా ప్రారంభం

దసరా బొనాంజా షాపింగ్ చేసి కూపన్లను లక్కీడ్రా బాక్స్‌లో వేస్తున్న కస్టమర్లు

అమీర్‌పేట, అక్టోబర్ 1 : నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికలు సమర్పిస్తున్న దసరా అతి పెద్ద షాపింగ్ బొనాంజాతో మరోసారి పాఠకుల ముందుకు వచ్చింది. దసరా పండుగ షాపింగ్ చేసే కొనుగోలుదారుల కోసం పదేండ్లుగా ఎంపిక చేసిన ఔట్‌లెట్లలో కూపన్లు అందించి, వారిని లక్కీ డ్రాలో భాగస్వాములను చేస్తున్నారు. మరుసటి రోజు డ్రా తీసి విజేతలకు బహుమతులను అందజేస్తున్నారు. ఈ సంవత్సరం దసరా బొనాంజాను మంగళవారం అమీర్‌పేటలోని కేఎల్‌ఎం ఫ్యాషన్ మాల్‌లో కొనుగోలుదారులు, అభిమానుల సమక్షంలో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికల ప్రకటనల విభాగం జీఎం సురేందర్‌రావు, స్ట్రాటజీ హెడ్ సి.వి.రావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. కేఎల్‌ఎం ఫ్యాషన్ మాల్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సులలో కొనుగోలుదారులు తమకు ఇచ్చిన కూపన్లను బాక్సులలో వేశారు. మొదటి కూపన్లను ఎర్రగడ్డ మోతీనగర్‌కు చెందిన ప్రియాంక, శిరీష డ్రాప్ బాక్స్‌లో వేశారు. నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం ఏజీఎంలు రాములు, రాజిరెడ్డి, డిప్యూటీ మేనేజర్ సందీప్ జోషి పాల్గొన్నారు.

నేడు తెలంగాణ భవన్‌లో గాంధీ జయంతి

జూబ్లీహిల్స్,అక్టోబర్1: బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నేడు గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు.

కోర్టు ఆదేశాల మేరకు నూతన భవనాన్ని కూల్చివేసిన నిధిమ్ యాజమాన్యం

స్వతహాగా నిధిమ్ భవన నిర్మాణం కూల్చివేత

మాదాపూర్, అక్టోబర్ 1: గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (నిధిమ్)లో చెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని మంగళవారం నిధిమ్ యాజమాన్యం స్వతహాగా కూల్చివేసింది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని గచ్చిబౌలి సర్వే నంబర్ 71లో 3 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో రామమ్మకుంట చెరువు ఉంది. చెరువు ఎఫ్‌టీఎల్‌తో కలుపుకొని దాదాపు 5 ఎకరాల విస్తీర్ణంతో ఉన్నది. ఈ చెరువును ఆక్రమించి నిధిమ్ కాంపస్ ఉండగా.. కొన్నేండ్ల కిందట నిధిమ్ యాజమాన్యం చెరువును పూడ్చి.. నూతనంగా భవన నిర్మాణం చేపట్టగా.. పలు స్వచ్ఛంద సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. కాగా, హై కోర్టు భవనాన్ని తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంతో.. నాధిమ్ యాజమాన్యం ఆ భవనం కూల్చివేత పనులను స్వతహాగా చేపట్టింది.

టీ హబ్‌లో స్ట్రాటజిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ

సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): సమస్య ఏదైనా.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చక్కని పరిష్కార మార్గాలను కనిపెట్టడమే లక్ష్యంగా స్టార్టప్ కార్యకలాపాలు విస్తృతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ రంగాల్లోని పరిశ్రమల వాస్తవిక పరిస్థితులు, వ్యాపారాల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేందుకు టీ హబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగాన్ని స్ట్రాటజిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీని (వ్యూహాత్మక పరివర్తన కమిటీ) ఏర్పాటు చేసింది. నూతన ఆవిష్కరణలు, వ్యాపార వ్యూహాలన్నీ వినూత్నంగా తీర్చిదిద్దేందుకు పరిశ్రమలకు చెందిన నిపుణులతో కలిసి ఏర్పాటు చేస్తున్న ఈ కమిటీ కొత్త స్టార్టప్‌ల ఏర్పాటు కోసం అవసరమైన సమాచారాన్ని, ఆయా రంగాల్లో ఉన్న అవకాశాలను తెలియజేసేందుకు పనిచేస్తుందని టీ హబ్ నిర్వాహకులు తెలిపారు.

హాస్టలా.. జైలా?

శ్రీచైతన్య కాలేజీలో మహిళా కమిషన్ చైర్మన్ తనిఖీ

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): శ్రీచైతన్య జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నవి హాస్టళ్లా.. జైళ్లా అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద మండిపడ్డారు. మంగళవారం ఆయా హాస్టళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీలకు సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది. ఆయా హాస్టళ్లలో విద్యార్థులకు సదుపాయాలు సరిగా లేవని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గదుల్లో వెంటిలేషన్ లేదని, మురికి కూపాలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే 181 నంబర్‌కు డయల్ చేసి, తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న క్యాబ్ డ్రైవర్లు

క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తాం

మల్కాజిగిరి, అక్టోబర్ 1: క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఓలా, ఊబర్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల కార్లు హైదరాబాద్‌లో నడపడం వల్ల స్థానికులకు ట్రిప్పులు దొరకడం లేదని, సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కాగా, రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు ఫోన్ ద్వారా ఎమ్మెల్యే సమస్యను తీసుకువెళ్లారు. స్పందించిన కమిషనర్.. సమస్యలు సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నగేశ్, కుమార్, నరేందర్, వీరేశ్ తదితరులు ఉన్నారు.

నగరంలో భారీ వర్షం

రోడ్లన్నీ జలమయం

గంటల తరబడి ట్రాఫిక్ జామ్

కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా 5.3 సెం.మీ. వర్షపాతం నమోదు

సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం వేళలో వర్షం కుర వడంతో రోడ్లన్నీ జలమయమై ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తింది. ఆఫీస్ కార్యకలాపాలు ముగించుకొని ఇండ్లకు తిరిగి వెళ్లే సమయం కావడంతో చాలా చోట్ల నగర వాసులు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. రహదారులు జలమయమైన చోట వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగాయి. పంజాగుట్ట, బేగంపేట, కూకట్‌పల్లి, మూసాపేట, నిజాంపేట, హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్, నాంపల్లి, కోఠి ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచింది. దీంతో కోర్ సిటీలో ప్రధాన రహదారులపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం అత్యధికంగా నార్త్ హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్‌లో 5.3 సెం.మీ, కూకట్‌పల్లిలో 5.1, శంషీగూడలో 4.7, సికింద్రాబాద్ పాటిగడ్డలో 4.6, బన్సీలాల్‌పేటలో 4.1, గోల్కొండలో 3.7 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా షేక్‌పేట, జూబ్లీ హిల్స్ ప్రాంతాల్లో 2.6 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ జామ్..

భారీ వర్షానికి ఐటీ కారిడార్‌లోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ముఖ్యంగా ఐటీ కారిడార్ ఐకియా, మైండ్ స్పేస్ జంక్షన్, సైబర్ టవర్స్ ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. సరిగ్గా ఐటీ ఉద్యోగులు ఇంటికి వెళ్లే సమయంలో ఐటీ కారిడార్‌లోని రోడ్లన్నీ వాహనాలతో నిండిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పలు చోట్ల నిలిచిన విద్యుత్ సరఫరా..

నగరంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. సికింద్రాబాద్ ప్రాంతంలోని శివ అరుణ్ కాలనీలో 3గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ప్రీతి తాలపల్లి ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశారు. ఇలా కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, గాజుల రామారం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా గంటల తరబడి నిలిచిపోవడంతో ప్రజలు అంధకారంలో గడపాల్సి వచ్చింది.

కుత్బుల్లాపూర్‌కు మెట్రో సేవలు విస్తరించాలి

ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి ఎమ్మెల్యే వినతి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1: హైదరాబాద్‌కు మణిహారంగా నిలుస్తూ.. మహానగర ప్రజలకు సేవలందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు (హెచ్‌ఎంఆర్) ఫేజ్-2లో కుత్బుల్లాపూర్‌కు మెట్రో సేవలను విస్తరించాలని కోరుతూ మంగళవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతో మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చుతూ.. దేశంలోనే మూడో అతిపెద్ద మెట్రో రైలు సంస్థగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలును మరింత విస్తరించాల్సిన అవసరం ఉన్నదన్నారు. దీనిలో భాగంగా మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణలో కుత్బుల్లాపూర్ ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కుత్బుల్లాపూర్, సుచిత్ర, కొంపల్లి ప్రాంతాలతో పాటు ఐడీపీఎల్, చింతల్, షాపూర్‌నగర్, జీడిమెట్ల, సూరారం, దుండిగల్ ప్రాంతాల నుంచి నిత్యం వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణాలు చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా గండి మైసమ్మ నుంచి సూరారం, జీడిమెట్ల, షాపూర్‌నగర్, చింతల్, బాలానగర్ చౌరస్తా మీదుగా భరత్‌నగర్ మెట్రో స్టేషన్ వరకు రూట్- 2లో మేడ్చల్ నుంచి కొంపల్లి సుచిత్ర బోయిన్‌పల్లి మీదుగా సికింద్రాబాద్‌కు మెట్రో రైలును ఏర్పాటు చేస్తూ నూతన మెట్రో లైన్ విస్తరణకు చర్యలు తీసుకోవాలని ఎండీకి వివరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి వినతి పత్రాన్ని ఇస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు

మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి కమలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, మహమూద్ అలీ, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు పరామర్శ

కాప్రా, అక్టోబర్ 1: హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి కమలమ్మ మృతిచెందడంతో మంగళవారం మాజీ ఆర్థిక మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితర నాయకులు బొంతు రామ్మోహన్‌ను, కార్పొరేటర్ శ్రీదేవియాదవ్‌ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, గొల్లూరి అంజయ్య, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, సాయిజెన్ శేఖర్, మహిపాల్‌రెడ్డి, 1-తదితరులు పాల్గొన్నారు.

వందకు వందనం..!

సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): వయసు పండిన.. అనుభవం నిండిన వారిని తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంగళవారం రవీంద్రభారతిలో సత్కరించింది. వందకు వందనం పేరిట గంగమ్మకు అవార్డు దక్కగా.. వయోభారంతో కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన ఆమెకు ఇంటి దగ్గరే అవార్డు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ మహం మాంత్రికుడు

★కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిత్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984. NT-334815

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

PLOT FOR SALE

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-338852

★అనుభవజ్ఞులైన ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు & కార్పెంటర్లు కావలెను. ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మంగళ్‌పల్లి, ఇబ్రహీంపట్నం నందు మ॥ 2.00 గంటల నుండి సా॥ 4.30 గంటల వరకు సంప్రదించగలరు. 9963477871 / 9963488553. NT-338771

CHANGE OF NAME

★I, AVULA REDDEMMA, W/o. Avula Nagarjuna Reddy, Age: 52 Yrs., R/o. Plot No. 84A, Radha Nagar Colony, Street No. 8, Bandlaguda Jagir Village, Gandipeta (MD), R.R. Dist. Before Marriage RACHAPALLI REDDEMMA, after Marriage AVULA REDDEMMA. Both Names are one person hence forth as Affdvit. NT-Sai Ram

★I, VIVEK KUMAR, Son of Birendra Prasad, Residing at Flat No. 3107, Crystal Tower Auro Reality Kohinoor, Khanamet Village, Khanammet, Kothaguda, K.V. Rangareddy, Telangana-500 084 have Changed the Name of My Minor Son VIHAAN, Aged 10 years and he shall hereafter be known as VIHAAN PARKAR KUMAR. NT-Prasad

CHANGE OF NAME

★I, KOLAN VEENA, W/o. Kolan Srivardhan Reddy, R/o. Flat No. 213, Street No. 1, PGR Divine, Nalanda Nagar, Hyderguda, Attapur, Ranga Reddy, T.S-500 048. Changed My Name as KOLAN VEENA REDDY for all purpose. NT-335173

LOST

★I, SRI PANDELLAPALLI VASUDEVA SREEKANTH, S/o. Late Vasudeva Reddy, R/o. H.No. 2-19-10-9/7, Balaji Nagar, Near Lakshmi Narasimha Swamy Temple, Stantanpuram, Kurnool City. My Elder Brother Sri P.V. Sreedhar, S/o Late Vasudeva Reddy is the absolute owner and possessor of property i.e., 1) Residential Plot bearing No. 961, admeasuring to an extent of 444.44 Sq.yards in Sy.No. 1203/2